Registered No. HSE/49. [Price : Rs.2.00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 13] AMARAVATI, MONDAY, 22nd NOVEMBER 2021.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 22nd November, 2021.

## L. A. BILL No. 13 of 2021.

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH ASSIGNED LANDS (PROHIBITION OF TRANSFERS) ACT, 1977.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventh Second Year of the Republic of India as follows ,-

1. (1) This Act may be called the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Act, 2021. *Short title and Commencement.*

(2) It shall be deemed to have come into force with effect on and from the 17th September, 2021.

2. In the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Act, 1977, in Section 3, for sub-sections (2A) and (2B), the following shall be substituted, namely ,- *Amendment of section 3.* *Act No.9 of 1977.*

"(2A) No assignee shall transfer any assigned house site or house constructed on any assigned house site, and no person shall acquire any assigned house site or house constructed on any assigned house site; either by purchase, gift, lease (except in the case of Lease to the Andhra Pradesh Green Energy Corporation Ltd., for use as deemed fit and including for usage of non-agriculture purpose), mortgage, exchange or otherwise, till completion of the period of ten (10) years from the date of assignment.

(2B) Where the assigned house site or house constructed on any assigned house site has already been alienated by the assignee as on the date of commencement of this Act; and complies with sub-section (2A);

Or

the assigned house site or house constructed on any assigned house site is proposed for alienation duly complying with the sub-section (2A), such alienation shall be permitted as per the procedure prescribed.".

Repeal and Savings.

3\. (1) The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Ordinance, 2021 is hereby repealed.

Ordinance No. 16 of 2021.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

Presently, the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Act, 1977 (Act No. 9 of 1977) provides that no assignee shall transfer / alienate the assigned house site or no person shall acqurire any assigned house site, either by purchase, gify, lease, mortgage, exchange or otherwise, till completion of the period of twenty (20) years from the date of assignment. The Government intends of reduce this period from twenty (20) years to ten (10) years;

The Government have further decided to rationlize the transfer of assigned house sites, which have already been taken place as on the date of commencement of the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Ordinace, 2021 (Andhra Pradesh Ordinance No. 16 of 2021) with uniform process with an aim to provide Housing for all.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Act, 1977 (Act No. 9 of 1977) suitably.

As the Legislature of the State is not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decison immediately, the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Ordinance, 2021. (Andhra Pradesh Ordinance No. 16 of 2021) was promulgated by His Excellency the Governor on the 16th September, 2021, which has been published in the Andhra Pradesh Gazette on 17th September, 2021.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**DHARMANA KRISHNA DAS,**
Deputy Chief Minister,
Revenue, Registration & Stamps
Government of A. P., Amaravati.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 2 of the Bill authorize the Government to issue notification or to make Rules in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

All such Rules so made or notification issued, which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the table of the both Houses of the State legislature and will be subject to any modification made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**DHARMANA KRISHNA DAS,**
Deputy Chief Minister,
Revenue, Registration & Stamps
Government of A. P., Amaravati.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLEY

The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2021 after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**DHARMANA KRISHNA DAS,**
Deputy Chief Minister,
Revenue, Registration & Stamps
Government of A. P., Amaravati.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
2021, నవంబర్ నెల, 22వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2021లోని 13వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) చట్టము, 1977ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, 17 సెప్టెంబరు, 2021వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

3వ పరిచ్ఛేదమునకు సవరణ. 1977లోని 9వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) చట్టము, 1977లోని 3వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదములు (2ఏ) మరియు (2బీ)లకు బదులుగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా,-

"(2ఏ) అప్పగింత పొందిన ఏ వ్యక్తియు అసైను చేయబడిన ఇంటి స్థలమును లేదా అసైను చేయబడిన ఏదేని ఇంటి స్థలములో నిర్మించిన ఇంటిని బదిలీ చేయరాదు మరియు అసైను చేయబడిన ఇంటి స్థలమును లేదా అసైను చేయబడిన ఏదేని ఇంటి స్థలములో నిర్మించిన ఇంటిని, కొనుగోలు, బహుమతి, లీజు ద్వారా కాని (ఆంధ్రప్రదేశ్ హరిత ఇంధన కార్పొరేషన్ లిమిటెడ్‌కు లీజుకిచ్చుటకు మినహాయించి వ్యవసాయేతర ప్రయోజనాల వినియోగంతో సహా మరియు వినియోగానికి సముచితమని భావించిన) తనఖా, మార్పిడి లేదా ఇతర విధంగా అసైను చేయబడిన తేదీ నుండి పది (10) సంవత్సరముల కాలావధి పూర్తయ్యే వరకు ఏ వ్యక్తియు ఆర్జించరాదు.

(2బీ) ఈ చట్టము అమలులోనికి వచ్చిన తేదీ నాటికి ఉన్న అసైను చేయబడిన ఇంటి స్థలము లేదా అసైను చేయబడిన ఏదేని ఇంటి స్థలములో నిర్మించిన ఇంటిని అసైన్‌దారు అప్పటికే అన్యాక్రాంతం చేసినపుడు ఉప-పరిచ్ఛేదము (2ఏ)ను పాటించవలెను.

లేదా

అసైను చేయబడిన ఇంటి స్థలము లేదా అసైను చేయబడిన ఏదేని ఇంటి స్థలములో నిర్మించిన ఇంటిని ఉప-పరిచ్ఛేదము (2ఏ)ను తగు రీతిగా పాటిస్తూ అన్యాక్రాంతము కొరకు ప్రతిపాదించినపుడు విహితపరచబడిన కార్యపద్ధతి ప్రకారము, అట్టి అన్యాక్రాంతమును అనుమతించవలెను."

రద్దు మరియు వ్యావృత్తులు. 2021లోని 16వ అధ్యాదేశము.

3. (1) ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) అధ్యాదేశము, 2021 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

(2) అట్టి రద్దుతో సంబంధము లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద ఏదైనా చేసిన లేదా ఏదేని చర్య తీసుకున్నప్పటికీ, ఈ చట్టము క్రింద చేసిన లేదా తీసుకున్నట్లుగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

అప్పగింత పొందిన ఏ వ్యక్తియు అసైను చేయబడిన ఇంటి స్థలమును బదిలీ చేయరాదు/ అన్యాక్రాంతం చేయరాదు లేదా అసైను చేయబడిన ఏదేని ఇంటి స్థలమును కొనుగోలు, బహుమతి, లీజు, తనఖా, మార్పిడి లేదా ఇతర విధముగా అప్పగింత పొందిన తేదీ నుండి 20 సంవత్సరముల కాలావధి వరకు ఏ వ్యక్తియు ఆర్జించరాదు అని ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) చట్టము, 1977 (1977లోని 9వ చట్టము) నిబంధిస్తున్నది. ప్రభుత్వము ఇట్టి కాలావధిని ఇరువది (20) సంవత్సరముల నుండి పది (10) సంవత్సరాలకు తగ్గించాలని భావిస్తున్నది;

అందరికి గృహవసతి కల్పించాలనే లక్ష్యముతో ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) అధ్యాదేశము, 2021 (2021లోని ఆంధ్రప్రదేశ్ 16వ అధ్యాదేశము) ప్రారంభమయ్యే తేదీ నాటికి ఇప్పటికే జరిగిన అసైను చేయబడిన ఇంటి స్థలాల బదిలీని ఏకరూప ప్రక్రియతో తదుపరి హేతుబద్ధీకరించాలని ప్రభుత్వం నిర్ణయించినది.

తదనుసారముగా, ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) చట్టము, 1977 (1977లోని 9వచట్టము)ను తగు రీతిగా సవరించాలని నిర్ణయించబడినది.

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి, సమావేశములో లేనందున, మరియు పై నిర్ణయమును వెంటనే అమలుచేయవలెనని నిర్ణయించినందున మాన్యశ్రీ గవర్నరు 16 సెప్టెంబరు, 2021వ తేదీన జారీచేసిన ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) అధ్యాదేశము, 2021 (2021లోని 16వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 17 సెప్టెంబరు, 2021వ తేదీన ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించడం జరిగింది.

ఈ బిల్లు, పైన పేర్కొనిన నిర్ణయమును అమలుపరచుటకు మరియు సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టుటకు ఉద్దేశించబడినది.

ధర్మాన కృష్ణదాస్
ఉపముఖ్యమంత్రి
రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్లు

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 2 వాటిలో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు లేదా నియమములు చేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా చేయబడిన నియమములు లేదా జారీచేయబడినట్టి అధిసూచనలు చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

ధర్మాన కృష్ణదాస్
ఉపముఖ్యమంత్రి
రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్లు

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

ధర్మాన కృష్ణదాస్
ఉపముఖ్యమంత్రి
రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్లు

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.